

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 130 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 10, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# మొద్దుబారిన.. మోడీ పాలన !

- ప్రజల బతుకులను బుగ్గిపాలు చేస్తున్నారు
- భజనపరులతో రాజ్యమేలుతున్నారు
- సేవ చేయడం చేతగాకే మత ఉన్మాదులను ఉసిగొల్పున్నారు
- చనిపోయిన గద్దర్ ను విమర్శించడమేందిరా సన్నాసుల్లారా
- ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ,తప్పెట్లు, తాళాలతో భజన చేస్తున్నారు
- సన్నాసులు అంతా దాపురమై ఎలాంటి దేశాన్ని ఇలా తయారు చేశారు
- ఒకవైపు దేశం ఆగమవుతుంటే మరోవైపు ఎన్నికల్లో మునిగితేలుతున్నారు
- అడవి సంపదను దోచుకుంటున్న మూర్ఖులు ఎవరు
- ఎన్నికల సంఘం ఏలుబడిలో బిజెపిదే పలుకువడి
- మహిళలను లోపరుచుకునే నేతలంతా బాబాలైపోతున్నారు
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశం అసమర్థుల చేతిలో అణిచి వేయబడుతుందని సమర్ధత లేని వ్యక్తుల చేతుల్లో ఇరుక్కొని సర్వం కోల్పోతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. దేశాన్ని దివాలా తీయడంలో రాటు తేలిపోతున్న ప్రధానమంత్రి దైవ భక్తి పేరు మీద ఐదు రాష్ట్రాల ఎన్నికలు నిర్వహించబడుతుండడం దేశంలోని ఎన్నికల విధానాలను పూర్తిగా నిర్వీర్యం చేయబడుతుందని తీవ్రంగా హెచ్చరించారు.దేశంలో ఎన్నికలు అనగానే నరేంద్ర మోడీ వస్త్రధారణ మారిపోతుందని భక్తి దుస్తులు ధరిస్తూ దేశంలో తనంత భక్తిపరుడు లేడనే విధంగా హిందూ సామ్రాజ్యపు రారాజుగా వెలుగొందడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన బిజెపికి పూర్తిగా అండగా నిలుస్తూ సహకరిస్తున్నది జాతీయ ఎన్నికల కమిషన్ అని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైనది మొదలుకొని ఎన్నికలు అయిపోయే వరకు పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వానికి జాతీయ ఎన్నికల కమిషన్ సహకరిస్తూ ప్రతి ఎన్నికల్లో గెట్టెక్కిస్తుందని ఎన్నికల అనగానే ఏదో రకమైన ఆలోచనలతో కేంద్ర ప్రభుత్వానికి సహాయపడుతున్న జాతీయ ఎన్నికల కమిషన్ విధానంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని పలువిధాల మార్పులు తీసుకురావాలని పేర్కొన్నారు.12 సంవత్సరాలుగా దేశంలో కరువుకాలాలు పెరిగిపోతుండగా బిజెపి అనుబంధదారులు ప్రభుత్వాన్ని మెచ్చుకుంటూ జాతీయ స్థాయిలో మొద్దుబారిని తనాన్ని ప్రదర్శిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రతి రాష్ట్రంలో నిర్వహించబడుతున్న ఎన్నికలలో గతంలో మాదిరిగా కాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వాలు అమల్లోకి తీసుకొచ్చే హామీలు ఎక్కడ సరిగా కనబడటం లేదని అలాంటి నామ మాత్రంగా ఎన్నికలు నిర్వహించబ డడానికి బలమైన కారణం రాజకీయ నాయకులకు ఎలక్ట్రానిక్ మిషన్స్ పద్ధతిలో ఎన్నికలు జరగడం అధికార పార్టీకి లాబదాయకంగా, ఉపయోగకరంగా ఉంటుందన్న బలమైన నమ్మకాన్ని కలిగి ఉండడం వల్లనే ప్రజలను పట్టించుకోవడంలేదని ప్రభుత్వాలు నిలదీశారు.12 సంవత్సరాలుగా దేశంలో మేకింగ్ ఇండియా విఫలమైందని,పిల్లల భద్రత విఫలమైందని,స్వచ్ఛభారత్ విఫల మైందని,నమామి గంగే విఫలమైందని,నోట్ల రద్దు దేశాన్ని బాధపెట్టిందని,కాలుష్య నియంత్రణ విఫలమైందని,100 స్మార్ట్ సిటీస్ విఫలమైందని,అవినీతి నియంత్రణ పూర్తిగా విఫలమైందని,బ్లాక్ మనీ తిరిగి తీసుకురావడం పూర్తిగా విఫలమైందని, 2023 నాటికి బుల్లెట్ ట్రైన్ విఫలమైందని,డాలర్ రూపాయి 40 విఫలమైందని,ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు విఫలమైనారని,రైతుల ఆదాయం రెట్టింపు పూర్తిగా

- మిగతా 2లో..



## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### రక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం

ఆదిలాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలోని ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇక్కడ రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఒక విమానాశ్రయాన్ని నిర్మించనున్నట్టు, అందులోనే పౌర విమాన సర్వీసుల కోసం ప్రత్యేకంగా ఒక ఎన్‌క్లేవ్ ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో పాటు రామ్మోహన్ నాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు: హరీశ్ రావు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తమ మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని తమ అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుమతులు లేకుండానే నడుపుతున్నారని రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. పొంగులేటికి చెందిన ఈ కంపెనీలో అవినీతి జరిగిందని సీఎం చెప్పడం, అధికారులు నోటీసులు ఇవ్వడం తప్పా లేక తన కంపెనీపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు. నాలుగు శాఖలకు చెందిన అధికారులు ఈ కంపెనీకి మూడుసార్లు నోటీసులు ఇచ్చారని తెలిపారు. తన కంపెనీ విషయంలో ముఖ్యమంత్రి తప్పు చెప్పారని సభలోనే పొంగులేటి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆయన పొంగులేటి కాదని, పొంగు'లూటీ' అని ఎద్దేవా చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారం గురించి మాట్లాడుతూ, రెండున్నరేళ్లుగా ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. అది ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తోందని నిలదీశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్ల పైకి మాత్రమే వెళుతుందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెసా చట్టం అమలుకు పకడ్బందీ చర్య

పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు
ఆదివాసీ ప్రజా సంఘాల జేపీసీ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షులు పోలేబోయిన
ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు

3



## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

మానవ మృగాలే మట్టి గలిపారా
ముక్కుపచ్చలారని అమ్మాయిలు మనిషిమృగాల వేటలో ప్రాణాలొడ్డుతున్నారు
ఇంతటి దుర్మార్గాలు మత్తు పానీయాల యువతే చేస్తారు
గూగులోతు చిట్టిని హతమార్చింది ఎవరు
అత్యాచారం చేసి హత్య చేశారని బంధువుల ఆరోపణ

2

జై భీమ్ POWER OF PEOPLE

## రాంజీ గోండ్ 166వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు





**మంగపేట ఏప్రిల్ 09: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండల హెడ్ క్వాటర్లో మాన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ భవనంలో ఈ రోజు ఆదివాసి మొదటి తరం పోరాట యోధుడు మర్సుకోల రాంజీ గోండ్ వర్ధంతి ఏప్రిల్ 9న మంగపేట మండలంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు మాట్లాడుతూ ఆదివాసి పోరాట యోధులను వీరులను స్మరించుకుంటూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆదివాసి గూడెంలో గ్రామంలో ఉత్సవాలుగా జరుపుకోవాలని కోరుతూ బ్రిటీష్ నైజాంలకు వ్యతిరేకంగా రాంజీ గోండ్ పోరాటాలు చేశారని ఆయనతో పాటు వేయి మందిని మరి చెట్టుకు ఉరి తీసిన విషయాన్ని గుర్తు చేశారు ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అయిన వర్ధంతి కార్యక్రమం చేయాలని డిమాండ్ చేస్తూ ఇలాంటి ఆదివాసి పోరాట యోధులు ఎంతో మంది పోరాటల ఫలితమే మనకు ఈ హక్కులు చట్టాలు రిజర్వేషన్ స్వేచ్ఛ అనుభవిస్తూనం కాబట్టి ప్రతి ఒక్కరు ఆదివాసి పోరాట యోధులను స్మరించుకుంటూ వాళ్ల స్ఫూర్తి తోటి పనిచేసి ఆదివాసుల హక్కులు చట్టాలు అస్తిత్వాన్ని మనగడను కాపాడాలని కోరుకుంటున్న ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, మన్య సీమ జిల్లా అధ్యక్షులు ఈసం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, పున్నెం రాములు, చాద హరిబాబు, తాటి సునీల్, దళిత సంఘంల నాయకులు పరిక శ్రీను, ఈసంపెల్లి సురేందర్, మన్య సీమ పరిరక్షణ సమితి మహిళ జిల్లా నాయకులు తోలేం సౌమ్య, ఇరప అరుణ, చుంచు వెంకటరమణ, మన్య సీమ మండల నాయకులు జబ్బ నరేష్, కొమరం రవి, పూనెం నరసింహారావు, మేకల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారుద.

## బదిలీపై వెళ్తున్న బోట సురేష్ కు క్రికెట్ టైమ్ ఘన సన్మానం



**మంగపేట ఏప్రిల్ 09: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో రెండున్నార సంవత్సరాలు మంగపేట కార్యదర్శిగా పనిచేస్తు అటు ఉద్యోగం చేస్తూ ప్రజల సమస్యలు తీరుస్తూ యువకులకు క్రీడాలలో కూడా వారికీ సహకారంగ ఉండేవారు అని ఈ రోజు మంగపేట క్రికెట్ టీం బదిలీపై వెల్తున్న కార్యదర్శి బోట సురేష్ ను సన్మానించిన తోటి క్రికెట్ టీం మెంబెర్స్ అలాగే తనతోటి కలసి ఆడిన క్రికెట్ బ్యాట్ పై సంతకాలు చేసి జ్ఞాపకార్థంగా బహుకరించారు, ఈ సందర్భంగా తోటి క్రీడా సహచరులు మాట్లాడుతూ సురేష్ సార్ లాంటి మంచి వ్యక్తి బదిలీపై వెళ్లడం చాల భాదగా వుంది అన్నారు అలాగే ఎక్కడ వున్నా వారు మంగపేట గ్రామానికి చేసిన సేవ ఎల్లప్పుడు గుర్తుంటుంది అన్నారు ,ఈకార్యక్రమంలో సయ్యద్ ఫయాజ్ ,ఇమ్రాన్ ఖాన్ ,టీ కే చారి ,అఫ్రోజ్ ,యస్ కే అజ్మత్ , పూనెం భాస్కర్ ,సయ్యద్ ఖలీద్ తుదితరులు పాల్గొన్నారు.

# మొద్దు "బారిన" మోడీ "పాలన

మొదటి పేజీ తరువాయి

విఫలమైనారని,నిరుద్యోగం తగ్గించడం పత్తాకు కనడం లేదని,2022 నాటికి 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ విఫలమైనారని ఇవన్నీ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో జరిగిన ఫెయిల్యూర్స్ అని వాటిని గమనించగా దేశం అభివృద్ధి ఎంత కుంటు పడిపోయిందో అర్థం చేసుకోగలమన్నారు.ఇవన్నీ జరిగాక దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కారు కూతలు కూసే రాజకీయ నాయకులను ఏమనాలో అర్థం కావడం లేదన్నారు.దక్షిణాది రాష్ట్రాలను వేటాడుతున్న ఆర్థిక ఇబ్బందులు కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తున్న విపత్తులేనని స్పష్టం చేశారు.ఏది చేసినా ప్రజలచే జై కొట్టించుకోవాలని దుర్బుద్ధి ఏదైతే ఉందో దానిని మొద్దు బారినతనంగా భావించాల్సి ఉంటుందన్నారు.పనికట్టుకొని తక్కువ కులస్తులను ఇబ్బంది పెట్టాలనే దురాత్మ కలిగిన ఆలోచనలు కేవలం ప్రజా వ్యతిరేక విధానాలను పాటిస్తూ అమలుపరిచే నాయకులకు మాత్రమే కలిగి ఉంటుందని మండిపడ్డారు.దేశం మొత్తం క్లిష్టమైన విపత్తు కాలాలను ఎదుర్కొంటుందని సామాన్యుల పాలుట శాపంగా మారుతున్న రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయి దేశ ప్రజలను ఒక్కతాటిగా ఇబ్బందుల పాలు చేయడానికి పూనుకుంటున్నాట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు.ఒకవైపు దేశాన్ని కరువు ప్రాంతంగా తయారు చేస్తూ మరోవైపు ధనికులతో పేదవాళ్లను సమాన పరుస్తూ ధనికులు ఆస్తులలో పేదల కూలీ పైసలను సరి సమానం చేసి జిడిపి అభివృద్ధిలో ఉందని ప్రచారం చేస్తున్న కేంద్ర మంత్రులను ప్రధానమంత్రిని దేశ ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలో తెలియడం లేదన్నారు.మరోవైపు లక్షల కోట్ల రూపాయలను బ్యాంకు రుణాల మాఫీల పద్ధతిలో వ్యాపారవేత్తలకు సహాయపడుతున్న ప్రభుత్వం పేదలను రైతులను ప్రాణం పోయేంతగా ఇబ్బందులు పడుతుందని గుర్తు చేశారు.కుల వృత్తుల నిర్మాణాలు నిర్మూల మవుతున్నందున కుల వివక్షత పెరిగిపోతూ తక్కువ కులస్తులపై అయస్థానాలతో దాడులు చేయిస్తున్నారని ప్రభుత్వాల మొద్దువారిన తనం చివరికి న్యాయస్థానాలను కూడా వదలట్లేదని దేశాన్ని నయవంచనకు గురి చేయడానికి 10,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సంపాదించుకున్న బిజెపి పార్టీ జాతీయస్థాయిలో అత్యంత ధనవంతులైన పార్టీగా బిజెపి అక్రమ ఆస్తులు పోగుచేస్తుందని తెలిసిపోతుందన్నారు.మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైన కేంద్ర ప్రభుత్వం ఎంత ఎక్కువ మంది మహిళలను లోపరుచుకొని వాళ్ళ జీవితాలను నాశనం చేస్తే అంత గొప్ప భాబాలుగా వెలుగొందుతున్నారని గుర్తు చేశారు.దేశ ప్రజలకు సేవలు చేయాలని ఆలోచనలు కేంద్ర ప్రభుత్వానికి లేదు కాబట్టే మోడీ పాలన మొద్దుబారి పోతుందని దేశ ప్రజలకు తెలిపారు.పేదలకు ఆర్థికపరమైన స్తోమతను కల్పించలేని ప్రభుత్వాలు అధికారంలో ఉండడానికి వీలు లేదని మట్టుకైతే బిజెపి ప్రభుత్వం ఎప్పుడో ఓటుని పాలయ్యేదని కానీ రెండుసార్లు దేశ ప్రజలను మోసం చేసి గెలిచిందని సంగతి స్వయంగా జాతీయ ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఎన్నికల విధానం దేశ ప్రజలకు గుర్తు చేస్తుందన్నారు.అడవి సంపదలను దోచుకుంటూ సామాన్యుల వాహనాలను ఎన్కౌంటర్ల రూపంలో



వస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం కోసం మన నేల మనది.,మన నీరు మనది,మన అడవులు మనవి, మన సంపదలు మనవి,ఆస్తులు మనవి మన ఉద్యోగాలు మనవి మన ప్రాంతం మనది అంటూ గజ్జ కట్టి గంతులేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన ప్రజా గేయ రచయిత గద్దర్ విలువ తెలియదని అందుకోసమే ఆయనను అవమాన పరుస్తున్నారని తెలంగాణ బిజెపి నేతలు రానున్న కాలంలో ప్రజాక్షేత్రంలో జరగబోయే ఎన్నికల్లో గద్దర్ ప్రభావాన్ని చవిచూస్తారని చనిపోయిన ఉద్యమకారుని వాడిపోసుకోవడం ప్రజాసేవకు పనికిరాని ప్రజాసేవకు చేతగాని నాయకులకు మాత్రమే చెల్లుబాటు అవుతుందని తెలుపుతూ అలాంటి గద్దర్ స్ఫూర్తిని తెలంగాణలో కాకుండా దేశవ్యాప్తంగా ఉద్యమింప చేస్తూ ప్రజా నాయకులు దేశ రక్షణలో వాళ్ల స్వరం వినిపించాలని కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న మొండి వైఖరిని మొద్దు బారినతనాన్ని ఖండిస్తూ నీరు కార్చబడే విధంగా దేశంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు సాగాలని పిలుపునిచ్చారు.

## జైళ్లలో ఖైదీలకు హెల్త్ మెగా క్యాంపులు నిర్వహణ




**వరంగల్, 09 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సెంట్రల్ జైల్ వరంగల్ మరియు సబ్ జైల్ నర్సంపేటలో హెల్త్ మెగా క్యాంపులు నిర్వహించబడినాయి. జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జైళ్లలో ఖైదీలు, సిబ్బంది వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారికి స్పెషలిస్ట్ వైద్యులచే పరీక్షలు, చికిత్సలు అందించినట్లు తెలిపారు. సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, పౌష్టికాహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే మానసిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల కూడా అనారోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటూ, ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగ, ధ్యానం, వ్యాయామాలకు కేటాయించాలని సూచించారు. ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సంప్రదించి సరైన చికిత్స పొందాలని కోరారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 6వ తేదీ నుండి నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలపై ప్రజలు అవగాహన పెంపొందించుకుని ఆరోగ్య సూచనలు పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జైల్ వరంగల్, సబ్ జైల్ నర్సంపేట సూపరింటెండెంట్లు, స్పెషలిస్ట్ వైద్యులు, జైలు ఖైదీలు, జైలు సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

**మానవ మృగాలే మట్టి గలిపారా**
**ముక్కుపచ్చలారని అమ్మాయిలు మనిషిమృగాల వేటలో ప్రాణాలొడ్డుతున్నారు**
**ఇంతటి దుర్మార్గాలు మత్తు పానీయాల యువతే చేస్తారు**
**గూగులోతు చిట్టిని హతమార్చింది ఎవరు**
**అత్యాచారం చేసి హత్య చేశారని బంధువుల ఆరోపణ**

**రాయపర్తి(జై భీమ్ న్యూస్)**



రాయపర్తి మండలంలోని ఏకే తండా గ్రామంలో ఓ యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతురాలు గూగులోత్ చిట్టి (20)గా గుర్తించారు. ఆమె నర్సంపేటలో బీఎస్సీ నర్సింగ్ చదువుకుంటూ ప్రతిరోజూ ఇంటి నుంచి కాలేజీకి వెళ్లి వచ్చేది. చిట్టి తల్లిదండ్రులు ఉపాధి కోసం హైదరాబాద్‌లో ఉండగా, ఆమె ఒంటరిగా ఇంట్లో నివసిస్తున్నట్లు సమాచారం. బుధవారం సాయంత్రం సాధారణంగానే ఇంటికి వచ్చిన చిట్టి, గురువారం తెల్లవారుజామున ఇంట్లోనే ఉరివేసుకున్న స్థితిలో మృతిచెందినట్లు గుర్తించారు. అయితే ఆమె మృతిచెందిన తీరు పలు అనుమానాలకు దారితీస్తోంది. మృతురాలి బంధువులు మాత్రం ఇది ఆత్మహత్య కాదని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. నలుగురు వ్యక్తులు అత్యాచారం చేసి హత్య చేసి, దానిని ఆత్మహత్యగా చూపించే ప్రయత్నం చేశారని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఆ నలుగురు ఎవరనేది స్థానికంగా బయటకు రావాల్సి ఉంది.ఇంతా జరిగాక ఆ నలుగురు వ్యక్తుల కదలికలపై స్థానికులకు పోలీసులకు ఎందుకు అనుమానం కలగడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది.గుగులోతు చిట్టి మరణించిన విషయం స్థానికులకే కాదు లోకమంతా అనుమానాలు వ్యక్తం అయ్యేలా చేస్తుంది.దోషులను కఠినంగా శిక్షించి గుగులోతు చిట్టికి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని అంతకుముందు బలవంతానికి పాల్పడినట్లు సంఘటన ఆనవాళ్లు తెలియజేస్తున్నప్పటికిని పోలీస్ అధికారులు క్షేత్రస్థాయి విచారణలో ఇంకా ఎన్నో విషయాలను తెలుగులోనికి తెచ్చే ఆస్కారం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై ఆగ్రహించిన బంధువులు, గ్రామస్తులు వర్ధన్నపేట బస్టాండ్ వద్ద వరంగల్--ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ, "ఈ ఘటనలో నిజానిజాలను పూర్తిగా వెలుగులోకి తీసుకొస్తాం. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉండగా, గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళుతుండటంపై ధర్మపురి అర్వింద్ స్పందన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ కు రాజీనామా చేసిన సీనియర్ రాజకీయవేత్త జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతుండటంపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో బీఎస్పీ నేత నిశాంత్ కార్తికేయను బీజేపీలోకి ఆహ్వానించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం ఒక తప్పుడు నిర్ణయమని, ఆయన తొందరపడి ఈ నిర్ణయం తీసుకున్నారని అర్వింద్ అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతంగా జీవన్ రెడ్డి అంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొంటూనే, అస్తిత్వం కోల్పోతున్న బీఆర్ఎస్‌లో చేరడం వల్ల ప్రయోజనం ఉండదని హితవు పలికారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌పై విమర్శలు చేస్తూ, ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి నష్టం కలిగిస్తారని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయన పార్టీలు మారుతుంటారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి విధివిధానాలు కరవయ్యాయని, ఆ పార్టీ మనుగడ కష్టమని అరవింద్ స్పష్టం చేశారు. ఒకవైపు జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ ఉత్సాహంగా ఉన్నా, బీజేపీ మాత్రం ఇది ఒక వ్యర్థ ప్రయత్నమని కొట్టిపారేస్తోంది.

# పవన్ ఖేరా అరెస్ట్‌పై ఉత్కంఠ

**తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరాకు అరెస్ట్ నుంచి తాత్కాలిక ఊరట లభిస్తుందా లేదా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రినికి భూయాన్ శర్మపై పరువు నష్టం కలిగించే ఆరోపణలు చేశారన్న కేసులో, తనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని కోరుతూ పవన్ ఖేరా దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు గురువారం తన తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ కె. సుజన శుక్రవారం ఈ తీర్పును వెలువరించే అవకాశం ఉంది. అసోం పోలీసులు నమోదు చేసిన కేసు నేపథ్యంలో, అక్కడి కోర్టులను ఆశ్రయించేందుకు వీలుగా తనకు ట్రాన్సిట్ యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేయాలని ఖేరా తన పిటిషన్‌లో కోరారు. ఖేరా తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, అసోం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపించారు. అయితే, అసోం అడ్వకేట్ జనరల్ దేవాజిత్ సైకియా ఈ వాదనలను వ్యతిరేకించారు. ఢిల్లీ నివాసి అయిన ఖేరా, హైదరాబాద్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ ఎందుకు దాఖలు చేశారో సరైన కారణాలు చూపలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రినికి భూయాన్ శర్మకు పలు విదేశీ పాస్‌పోర్టులు, విదేశాల్లో ప్రకటించని ఆస్తులు ఉన్నాయని పవన్ ఖేరా ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై అసోం పోలీసులు ఆయనపై పరువునష్టం, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర వంటి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 14 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఢిల్లీలోని ఖేరా నివాసానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేరు. మరోవైపు, హైదరాబాద్‌లోని ఆయన భార్య నీలిమ ఇంటి వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, అజ్ఞాతం నుంచి పవన్ ఖేరా ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఆయనపై, ఆయన భార్యపై వచ్చిన ఆరోపణలకు సీఎం సమాధానం చెప్పాలే తప్ప, పోలీసులను అడ్డుపెట్టుకోవడం సరికాదని అన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడనని, రాహుల్ గాంధీ సైనికుడిగా ప్రశ్నలు అడుగుతూనే ఉంటానని స్పష్టం చేశారు.

# పాత్‌ఫైండర్ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే అవార్డు వేడుకలు

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

పాత్‌ఫైండర్ హై స్కూల్, ఇనవోలు ఆధ్వర్యంలో యూకేజీ, ఐదు తరగతుల విద్యార్థుల కోసం గ్రాడ్యుయేషన్ డే మరియు అవార్డు వేడుకను ఈ కార్యక్రమం 08 ఏప్రిల్ 2026 ఉదయం 9:30 గంటలకు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఎల్.ఎన్. వెంకటేశ్వరరావు (డైరెక్టర్ చైర్మన్),ఎం.డి. సుభానుద్దీన్ (ప్రిన్సిపాల్) హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి, ఎంతో ఆనందంతో సర్టిఫికెట్లు స్వీకరించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వివిధ విభాగాలలో అవార్డులు అందజేశారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ,"విద్యార్థుల భవిష్యత్తు బలంగా ఉండాలంటే పునాది దశలోనే మంచి మార్గదర్శనం అవసరం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం ఆనందోత్సాహాలతో విజయవంతంగా నిర్వహించారు.



# రోడ్డు భద్రతపై వారాంత ప్రత్యేక కార్యక్రమాలు







వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, పోలీస్ డిజిపి శివధర్ రెడ్డి ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో పాల్గొన్న వరంగల్ సీపీ అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను వివరిస్తూ ఈ నెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు వారాంతపు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేసి, సభ్యులతో ప్రమాణం చేయించడం జరుగుతుందని . రెండవ రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రజలతో ప్రమాణం చేయించడంతో పాటు ప్రమాదాలకు గురయ్యే కూడళ్లను గుర్తించడంతో పాటు తగు చర్యలు తీసుకోబడుతాయని. మూడవ రోజు బాలల రోడ్డు భద్రత దినోత్సవంగా నిర్వహించి, విద్యార్థులకు రోడ్డు దాటే విధానం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించబడుతుందని. నాలుగవ రోజు సోషల్ మీడియా ద్వారా అధికారులు, ప్రజలు రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడంతో పాటు. డ్రైవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పరిశీలించారు. ఐదవ రోజు గోల్డెన్ అవర్ స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి, ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించే విధానాలపై అవగాహన కల్పించబడుతుందని. ఆరవ రోజు జీరో ఎన్‌ఫోర్స్‌మెంట్ డేగా నిర్వహించి, ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు జరిమానాలు విధించకుండా కౌన్సిలింగ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించ బడుతాయని పోలీస్ కమిషనర్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జాన్ నర్సింహులు, ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, శ్రీనివాస్, రమేష్ లు పాల్గొన్నారు.

## కె.యు. పరిధిలోని పీజీ సెంటర్లలో పొలిటికల్ సైన్స్ కోర్సులు ప్రారంభించాలి.

-కె.యు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య కు వినతిపత్రం




**తేది:09-04-2026 కాకతీయ యూనివర్సిటీ (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో కొనసాగుతున్న ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్, జనగామ, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, గోదావరిఖని పీజీ సెంటర్లలో పొలిటికల్ సైన్స్ కోర్సులు ప్రారంభించాలని కోరుతూ పొలిటికల్ సైన్స్ పరిశోధక విద్యార్థులు గురువారం కేయు రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య కు వినతిపత్రం అందించారు. నేటి సమాజం లో వస్తున్న మార్పులు, జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, భారత రాజ్యాంగం ప్రాధాన్యత భావి భారత పౌరులకు సంక్షిప్తంగా అవగాహన కల్పించే కోర్సు రాజనీతి శాస్త్రం అని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత యూనివర్సిటీ అధికారులు స్పందించి ,కె.యు.పరిధిలోని అన్ని పీజీ సెంటర్లలో పొలిటికల్ సైన్స్ కోర్సును ప్రారంభించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థులు డాక్టర్ తాళ్లపల్లి నరేష్, డాక్టర్ గుండేటి సుమన్, మాదాసి రమేష్, జి. సురేష్, కేతపాక ప్రసాద్, బి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ హ్యూమానిటీస్ బిల్డింగ్ లోని విభాగాలు 'క్లీన్ అండ్ గ్రీన్






**తేదీ: 09.04.2026 (కేయూ జై భీమ్ న్యూస్)**

"తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా, విశ్వవిద్యాలయ హ్యూమానిటీస్ బిల్డింగ్ లోని విభాగాలు 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమాన్ని నిర్వహించాయి. పరిసరాల్లో ఉన్న చెత్త, చెదారం, అలాగే ఉపయోగించని వస్తువులను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కే.యూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు,డాక్టర్ ఎం. లింగయ్య, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ ఓ. మోహన్ పాల్గొనగా, పరిశోధకులు మరియు విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## సమాచారం ఇస్తే రూ.5 వేలు -- గంజాయి నియంత్రణకు ఎస్పీ కఠిన చర్యలు

**మహబూబాబాద్, 09 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**


జిల్లాలో గంజాయి వినియోగం, అక్రమ రవాణా నియంత్రణపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ శబరిష్ వెల్లడించారు. యువత ఆరోగ్యం, భద్రత మరియు భవిష్యత్తును కాపాడడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గంజాయి మత్తు పదార్థాల ప్రభావం వల్ల యువత దారి తప్పుతున్నారని, వారి జీవితాలు ప్రమాదంలో పడుతున్నాయని పేర్కొంటూ, ఈ సమస్యను సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వినియోగం, నిల్వలు లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం లభించిన వెంటనే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్న ఎస్పీ, గంజాయి సంబంధిత సమాచారాన్ని అందించిన వారికి రూ.5 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించేందుకు 8712656999 మొబైల్ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. గంజాయి రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.



## పెసా చట్టం అమలుకు పకడ్బందీ చర్య

పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు



**మంగపేట ఏప్రిల్ 09:జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ యాక్షన్ కమిటీ అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ విలేకర్లతో సమావేశంలో మాట్లాడుతూ మంత్రి సీతక్క హైదరాబాద్ బిఆర్ అంబెడ్కర్ సంచివాలయంలో ప్రకటించిన ప్రకారం ములుగు జిల్లా అధికారులు స్వందించి ములుగు జిల్లాలో పెసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి ములుగు జిల్లా షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీ ప్రాంతంలో పెసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. హైదరాబాద్ లో బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మిషన్ భగీరథను ఉపాధిహామీ పథకాలు మొదలగు వివిధ అంశాలపై అధికారులతో నిర్వహించారు పెసా చట్టం 1/59,1/70 యాక్ట్ ప్రకారం 1289 గ్రామ పంచాయతీలలో ఆదివాసీ గిరిజన చట్టలకు హక్కులను రక్షించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలి అన్నారు ఇసుక అడవి వనరుల వివిధ రకాల వినియోగంపై నిర్ణయ అధికారం పెసా గ్రామసభలకే స్పష్టం చేశారు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన పెంచాలన్నారు జిల్లా కోఆర్డినేటర్లు గ్రామ మొబిలైజర్ల నియామకాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నా యని దూర ప్రాంతంలో నెట్వర్క్ సమస్యల వల్ల ఫేషియల్ రికాగ్నేశన్ హాజరు నమోదు కష్టంగా మారిందని అధికారులు వివరించారు ఈ నిబంధనను సడలించాల్సిందిగా కేంద్రానికి లేఖ రాయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. పెసా చట్టం1996 అంటే ఏమిటి. పెసా చట్టం. 1996 అనేది పంచాయతీల (షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తీర్ణ )చట్టం 1996 యొక్క నిబంధనలను చూచి స్తుంది. పంచాయతీలకు సంబంధించిన రాజ్యాంగంలోని తొమ్మిదవ భాగం నిబంధనలు కొద్దిగా సవరించిన రూపంలో ఐదు షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరించడానికి పార్లమెంటులో చేసిన చట్టమే ఇది. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతం అంటే ఏమిటి? భారతదేశంలో ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలు అనేవి పది రాష్ట్రాలలో గణనీయమైన గిరిజన జనాభా ఉన్న నిర్దేశిత ప్రాంతాలు. ఆర్థికంగా వెనుకబడిన ఆదివాసులు ఇక్కడ నివసిస్తున్నందున. దేశంలోని ఇతర ప్రాంతాల కంటే ఈ ప్రాంతాలను భిన్నంగా చూస్తారు. వారి పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఉంది. రాజ్యాంగం ఈ ప్రాంతాలకు ఒక ప్రత్యేక పరిపాలన వ్యవస్థను నిర్దేశిస్తుంది. మరియు రాష్ట్రంలో పనిచేసే సాధారణ పరిపాలన యంత్రాంగం మొత్తం ఈ ప్రాంతాలకు విస్తరించదు.

## ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను కొనసాగిదాం

పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్




**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

ఈరోజు పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలో జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభల పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి ,మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ , విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అన్నారు . క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడు అన్నారు. సమసమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై పోరాడాలని, అమరత్వాన్ని స్మరించుకుంటూ, జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ఆయన విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఏప్రిల్ 10 నుండి 14 వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జార్జి రెడ్డి వర్ధంతి సభలు నిర్వహించాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు ఫర్హాన్,రాజేష్, సోను, అదిద్య, నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి ఇంటి వద్ద తోపులాట..

జర్నలిస్టులకు గాయాలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

జగిత్యాలలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీశాయి. మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం వద్ద జరిగిన తోపులాటలో మీడియా ప్రతినిధులు గాయపడటం, వారి పరికరాలు ధ్వంసం కావడం తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే... కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ తదితరులతో కలిసి జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు ఒక్కసారిగా లోపలికి దూసుకురావడంతో అక్కడ తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. అదుపుతప్పిన కార్యకర్తలు అక్కడ విధుల్లో ఉన్న మీడియా ప్రతినిధులపై పడిపోవడంతో పలువురు జర్నలిస్టులకు గాయాలయ్యాయి. తోపులాటలో ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ఖరీదైన వీడియో కెమెరాలు కిందపడి ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన మీడియా ప్రతినిధులు, ఆ కార్యక్రమాన్ని బాయ్ కాట్ చేసి నిరసన తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ





**- సేవలకు మరింత డిజిటల్ బలం**

**హన్మకొండ, 09 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మడికొండలోని మా గార్డెన్స్‌లో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై, శాసనసభ్యులు కేఆర్ నాగరాజుతో కలిసి టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సేవలు సమాజానికి అమూల్యమైనవని కొనియాడారు. చిన్నారుల పోషణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గర్భం దాల్చిన దశ నుంచే మహిళలకు పోషకాహారం అందించడం, పుట్టిన పిల్లల ఆరోగ్యం, ప్రాథమిక విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వంటి బాధ్యతలను వారు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని అన్నారు. స్మార్ట్‌ఫోన్ల పంపిణీతో ప్రభుత్వ పథకాల అమలు మరింత వేగవంతమవుతుందని, లబ్ధిదారులకు సమాచారం సులభంగా చేరుతుందని ఆమె పేర్కొన్నారు. డిజిటల్ సాంకేతికత వినియోగంతో అంగన్వాడీ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతాయని అభిప్రాయపడ్డారు. పిల్లల మానసిక అభివృద్ధిని పర్యవేక్షించడం కూడా అంగన్వాడీ టీచర్ల బాధ్యతలో భాగమని, ఆటిజం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన వైద్యం అందించవచ్చని తెలిపారు. అలాగే మహిళలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతమవుతుందని చెప్పారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి, డిడబ్ల్యూఓ విశ్వజ, సీడీపీఓలు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హూడీ కళాశాల విద్యార్థిని దీపికా గుప్తా 600 మార్కులకు 592 మార్కులు సాధించింది

**ఒక కూలీ కూతురి విజయం**

**89 మందిలో 76 మంది ఉత్తీర్ణులయ్యారు.**



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

మహాదేవపుర నియోజకవర్గంలోని హూడీ కళాశాల ఆర్ట్స్ విభాగం విద్యార్థిని దీపికా గుప్తా, ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలో 600 మార్కులకు 592 మార్కులు సాధించి కళాశాలకు, గ్రామానికి కీర్తిని తెచ్చిపెట్టింది. ఆమె ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చినప్పటికీ, తన కఠోర శ్రమతో ఈ విజయాన్ని సాధించడం గమనార్హం. దీపికా గుప్తా చాలా సంవత్సరాలుగా హూడీ గ్రామంలోని సరోజమ్మ అద్దె ఇంట్లో నివసిస్తోంది, ఆమె తండ్రి కూలీగా పనిచేస్తాడు, కుటుంబంలో ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, ఆమె చదువులో రాణించింది. ఈ సంవత్సరం, హూడీ కళాశాల నుండి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షకు హాజరైన మొత్తం 89 మందిలో, 76 మంది ఉత్తీర్ణులయ్యారు. కళాశాల ఫలితాలు అద్భుతంగా ఉన్నాయి, మరియు విద్యార్థుల విజయాల పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, 16 మంది విద్యార్థులు 85 శాతానికి పైగా మార్కులు సాధించి విశేష విజయాలు సాధించారు. కళాశాల యాజమాన్యం మరియు గ్రామస్థులు విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## 13 నుంచి 18 వరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహణ





**హన్మకొండ, 09 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో రోడ్డు భద్రతను పెంపొందించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఈనెల 13 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. వాహనాల పెరుగుదల, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి, "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని వారం రోజులపాటు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించడం, ప్రమాద ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రైవేట్ పాఠశాల వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు, డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం వంటి చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో, వరంగల్ పోలీస్ కమిషనర్ సమన్వయంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, జడ్పీ సీఈవో శేషాద్రి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎంవీఐ వేణుగోపాల్, ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మడ్ పోలీస్ అధికారులు, సిబ్బంది నివాస భవనాల నిర్మాణ పనులను పరిశీలించిన సీపీ

**రామగుండం, 09 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



పోలీస్ కమిషనరేట్ సాయుధ బలగాల అధికారుల, సిబ్బంది క్వార్టర్స్ నూతన భవనాల నిర్మాణ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, సీపీ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ఐలు శేఖర్, రమేష్ ఉన్నారు.

## హెచ్ఐవిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





**హన్మకొండ, 09 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హెచ్ఐవి గురించి ప్రజల్లో కొంత అవగాహన ఉన్నప్పటికీ, మరింత విస్తృత స్థాయిలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా హెచ్ఐవి అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్ఐవి నియంత్రణలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. వారు ప్రజలకు దగ్గరగా ఉంటూ అవగాహన, నిర్ధారణ పరీక్షలు, చికిత్స విధానాలపై వివరించాలని సూచించారు. హెచ్ఐవి నియంత్రణలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల కృషిని ఆయన అభినందించారు. వైద్య రంగంలో పురోగతి సాధించడంతో హెచ్ఐవి సోకిన గర్భిణీల నుండి శిశువులకు వ్యాధి సంక్రమణను నివారించేందుకు సమర్థవంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లు, వలస కార్మికులు వంటి హై రిస్క్ గ్రూపులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సురక్షిత జీవన విధానంతో హెచ్ఐవిని పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. అలాగే హెచ్ఐవి బాధితుల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా మానవత్వంతో వ్యవహరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ అదాలత్ జంక్షన్ వరకు సాగి, అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, పోచమ్మకుంట, లష్కర్ సింగారం, శాయంపేట ప్రాంతాల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సెయింట్ ఆన్స్, సెయింట్ జోసెఫ్, ఫాదర్ కొలంబో నర్సింగ్ విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అదనంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ రుబీనా, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## టాలీవుడ్ లో కొత్త వివాదం...

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలుగు చిత్ర పరిశ్రమలో మరో కొత్త వివాదం రాజుకుంది. థియేటర్లలో సినిమాల ప్రదర్శనకు సంబంధించి తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) ఇటీవల ప్రతిపాదించిన "పర్సంటేజ్ ఆధారిత స్క్రీనింగ్ మోడల్"పై అగ్ర నిర్మాతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని ఏకపక్షంగా తమపై రుద్దడాన్ని అంగీకరించబోమని స్పష్టం చేస్తూ, యాక్టివ్ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ (టీఎఫ్‌పీజీ+) ఏప్రిల్ 8న ఛాంబర్‌కు ఓ అధికారిక లేఖ రాసింది. మార్చి 25, ఏప్రిల్ 2 తేదీలలో టీఎఫ్ సీసీ జారీ చేసిన సర్క్యులర్‌లను ప్రస్తావిస్తూ, ఈ కొత్త విధానం తమకు ఆమోదయోగ్యం కాదని నిర్మాతలు తేల్చిచెప్పారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న పాత విధానాన్నే కొనసాగించాలని వారు కోరారు. ఎగ్జిబిటర్లతో నేరుగా చర్చలు జరిపి, తమ నిబంధనల ప్రకారమే సినిమాలను పంపిణీ చేసుకుంటామని గిల్డ్ స్పష్టం చేసింది. టీఎఫ్ సీసీ ప్రతిపాదించిన కొత్త విధానాన్ని పాటించే థియేటర్లకు తమ సినిమాలను ప్రదర్శన కోసం ఇచ్చేది లేదని నిర్మాతలు తమ లేఖలో అల్టిమేటం జారీ చేశారు. వారిలో రవిశంకర్ యలమంచిలి (మైత్రీ మూవీ మేకర్స్), సుధాకర్ చెరుకూరి (ఎస్-ఎల్వి సినిమాస్), టీజీ విశ్వప్రసాద్ (పీపుల్ మీడియా ఫ్యాక్టరీ), నాగవంశీ (సితార ఎంటర్‌టైన్‌మెంట్స్), రవికిశోర్ (స్రవంతి), సుప్రియ (అన్నపూర్ణ స్టూడియోస్), బాపినీడు (ఎస్‌వీసీసీ), స్వప్న దత్ (స్వప్న సినిమా), సాహు గారపాటి (షైన్ స్క్రీన్స్), రాజీవ్ రెడ్డి (ఫస్ట్ ఫ్రేమ్), వెంకట సతీష్ కిలారు (వృద్ధి సినిమాస్), నాని (వాల్ పోస్టర్ సినిమా), చిట్టూరి శ్రీనివాసరావు (శ్రీనివాస సిల్వర్ స్క్రీన్), బన్నీ వాసు (బన్నీ వాస్ వర్క్స్), ఎస్‌కేఎన్ (మాస్ మూవీ మేకర్స్), ధీరజ్ మొగిలినేని (ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్) ఉన్నారు.

## పంటలు పండే భూముల్లో పారిశ్రామిక పార్కులా: లిదోమ బీఆరెస్ నాయకులు




**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

రెండు పంటలు పండే బంగారం లాంటి పేదల భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటా.. అంటూ దోమ మండల బీఆర్ఎస్ నాయకులు కె రాజిరెడ్డి, గుర్మిట్కల్ మల్లేశం, గోపాల్ గౌడ్, ఖాజాపాషాలు మండి పడ్డారు. మంగళవారం పరిగి మండలంలో జరిగే హరీష్ రావు పర్యటనకు వెళ్ళకుండా, దోమ పోలీసులు అడ్డుకొని దోమ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం పట్ల, ప్రభుత్వ తీరు పట్ల తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏమర్జెన్సీ పాలనను తలపించే విదంగా ఉందన్నారు. ఎకర రెండు ఎకరాల పొలం ఉన్న పేదల భూముల్లో ఇండస్ట్రీయల్ పార్కులు చేసి ప్రభుత్వం అధిక ధరలకు పారిశ్రామిక వేత్తలకి అమ్ముకోవడం వెనుక పెద్ద ఎత్తున అక్రమ సంపాదన ఉద్దేశం ఉన్నట్టు కనబడుతుంది అని అన్నారు. వ్యవసాయం కీ పనికి రాని భూములను వదిలి పంటలు పండే భూముల పైన పడి తర తరలుగా వ్యవసాయం ను నమ్ముకున్న పేద రైతుల బతుకులు అన్యాయం అవుతాయని దోమ మండలం బట్ల సందరం పరిగి మండలం రాపోల్, కాళ్ళపూర్ గ్రామాల్లో పారిశ్రామిక పేరుతొ భూములు లాక్కోవడం, అట్టి భూమిలో కనీసం ప్రభుత్వ బాగ స్వామ్యంతో పారిశ్రమలు ఏర్పాటు చేసి, ఈ ప్రాంత ప్రజల ఉపాధి ఉద్యోగ పరంగా కూడా ఉపయోగపడే పారిశ్రమలు కావని, హైదరాబాద్ కీ దగ్గర ఉండడం వళ్ళ పార్కులు కారిడర్లు ఏర్పాటు చేసి బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టి నోట్ల కట్టలను దండు కోవడమేనని వారు విమర్శించారు. రాళ్ల రప్పలతో కూడిన అడువులను వదిలి వ్యవసాయం చేసే భూములను ఎంచుకోవడం లో ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో అర్థం కావడం లేదన్నారు.

## చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణీ

**హన్మకొండ, 09 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



హనుమకొండలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, లోడి స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధులతో జీవిస్తున్న చిన్నారులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఫాతిమా నగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ ఎన్. రవి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి సమాజానికి భవిష్యత్తు కాబట్టి వారికి సరైన విద్య, వైద్యం, పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. చిన్నారులకు మానసికంగా అండగా నిలుస్తూ పోషకాహార కిట్లను అందిస్తున్న లోడి సంస్థ సేవలను ఆయన అభినందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య మాట్లాడుతూ, చిన్నారుల్లో సాధారణంగా కనిపించే రక్తహీనత, ఎత్తుకు తగిన బరువు లేకపోవడం వంటి సమస్యలను అధిగమించడంలో ఇటువంటి పోషకాహార కిట్లు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. లోడి స్వచ్ఛంద సంస్థ గత 20 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, సుమారు 250 మంది చిన్నారులకు ప్రతి రెండు నెలలకు ఒకసారి పోషకాహార కిట్లు అందించడం అభినందనీయమని అడిషనల్ డీఎంహెచ్ఓ డా. మదన్ మోహన్ రావు తెలిపారు. పాదర్ ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో ఇలాంటి సేవలను మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి, డెమో అశోక్ రెడ్డి, ఐసీటీసీ సూపర్వైజర్ రామకృష్ణ, డేటా మేనేజర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టులో మీడియా అక్రిడిటేషన్ పాలసీపై విచారణ కీలక మలుపు

**హైద్రాబాద్, 09 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో అమలులో ఉన్న వివాదాస్పద మీడియా అక్రిడిటేషన్ పాలసీపై దాఖలైన పిటిషన్ల విచారణ తెలంగాణ హై కోర్ట్ లో కీలక దశకు చేరుకుంది. పరిపాలనా నియంత్రణ మరియు పత్రికా స్వేచ్ఛ మధ్య నెలకొన్న విభేదాలను ఈ కేసు మరింత స్పష్టంగా బయటపెడుతోంది. ఇది కేవలం ప్రభుత్వ విధానంపై చర్చ మాత్రమే కాకుండా, భారత రాజ్యాంగం కింద ఉన్న పత్రికా స్వేచ్ఛ, జీవనోపాధి హక్కుల పరిరక్షణకు సంబంధించిన ప్రధాన అంశంగా మారింది. ఈ వివాదానికి మూలం ప్రభుత్వం జారీ చేసిన 'జి.ఓ. ఎంఎస్ . నం. 252' మరియు సవరించిన 'జి.ఓ. ఆర్టీ. నం. 103'. ఈ ఉత్తర్వులను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటిస్తూ, రద్దు చేయాలని తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సహా పలు జర్నలిస్టు సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి. పిటిషనర్ల వాదన ప్రకారం, ఈ పాలసీ ముఖ్యంగా డిజిటల్ మీడియా మరియు ఉర్దూ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం చేస్తోంది. కొత్తగా నిర్దేశించిన అర్హత ప్రమాణాలు చాలా కఠినంగా ఉండటంతో చిన్న మీడియా సంస్థలు, ప్రాంతీయ భాష పత్రికలు ప్రభుత్వ గుర్తింపు పొందే అవకాశాలు కోల్పోతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కేసును చీఫ్ జస్టిస్ అలోక్ అరదే మరియు జస్టిస్ జె. శ్రీనివాస్ రావులతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. విచారణ సందర్భంగా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ (జిఎడి), ఇన్ఫర్మేషన్, పబ్లిక్ రిలేషన్స్ కమిషనర్, మీడియా అకాడమీ చైర్మన్‌లకు కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే, కోర్టు ఇచ్చిన గడువు ముగిసినా ప్రభుత్వం ఇంకా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడాన్ని బెంచ్ గమనించి అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను ఏప్రిల్ 29, 2026కు వాయిదా వేస్తూ, అప్పటివరకు అన్ని అంశాలపై పూర్తి వివరాలతో సమాధానం సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పిటిషనర్లు ఈ పాలసీ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14 (సమానత్వ హక్కు), 16 (ఉద్యోగ అవకాశాల్లో సమానత్వం), 19 (వ్యక్తి స్వేచ్ఛ, అభివ్యక్తి స్వేచ్ఛ) మరియు 21 (జీవన హక్కు)లకు వ్యతిరేకమని వాదిస్తున్నారు. అక్రిడిటేషన్ కార్డు కేవలం గుర్తింపు పత్రం మాత్రమే కాకుండా, అధికారిక సమాచారం, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రాప్యత కల్పించే కీలక సాధనమని వారు పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఆర్టికల్ 21 కింద జీవనోపాధి హక్కు దెబ్బతింటుందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ లేకుండా జర్నలిస్టులు తమ వృత్తిని సమర్ధవంతంగా కొనసాగించలేరని, ఆదాయ వనరులు కూడా ప్రమాదంలో పడతాయని వివరించారు. కోర్టు తక్షణ స్టే ఇవ్వకపోయినా, జర్నలిస్టుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని తాత్కాలిక ఉపశమనం కల్పించింది. ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును ఏప్రిల్ 30, 2026 వరకు పొడిగించాలని ఆదేశించింది. దీంతో గడువు ముగిసే భయంతో ఉన్న వేలాది జర్నలిస్టులకు కొంత ఊరటనిచ్చింది. పిటిషనర్ల తరఫున వాదించిన సీనియర్ అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టులకు రక్షణ కవచం వంటివి. తాజా పాలసీ ద్వారా ప్రభుత్వం అనవసర పరిమితులు విధిస్తూ రాజ్యాంగ హక్కులను హరిస్తోంది అని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ మోహియుద్దీన్ మాట్లాడుతూ, జి.ఓ. 252లో ఉర్దూ మీడియా సంస్థలకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని, ఇది భాషా ఆధారంగా వివక్షకు దారితీస్తోందని విమర్శించారు. ఈ కేసు ప్రస్తుతం తెలంగాణలో పత్రికా స్వేచ్ఛ భవిష్యత్తును నిర్ణయించే కీలక పరీక్షగా మారింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తన మీడియా విధానాన్ని రాజ్యాంగ పరంగా ఎలా సమర్థించుకుంటుందన్నది ప్రధాన చర్చాంశంగా నిలిచింది. ఏప్రిల్ 30 వరకు ఇచ్చిన గడువు జర్నలిస్టులకు తాత్కాలిక ఉపశమనమే అయినప్పటికీ, అసలు పరిష్కారం మాత్రం ఏప్రిల్ 29, 2026న జరగనున్న తదుపరి విచారణలోనే వెలుగులోకి రానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మీడియా వర్గాలు, జర్నలిస్టు సంఘాలు కోర్టు తీర్పుపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.




## ముసుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా విజయవంతం చేద్దాం

### అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ప్రచార కార్యదర్శి కాడపాక శ్యామ్

**(రామప్ప)వెంకటాపూర్ ఏప్రిల్ 09: జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డా. బి, ఆర్,అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 తేదీన అంబేద్కర్ జయంతి వేడుకలు ఈ సారి ఎంతో ఘనంగా మునుపెన్నడు చూడని రీతిలో చేయడం జరుగుతుంది ఎందుకు అంటే ఇన్ని సంవత్సరాలు మన దళిత నాయకులు లేదా అధికారుల లోపం వల్లనో ఇంతకాలం ఏదో చేయాలి కాబట్టి చేద్దాం అనే రీతిలో సాగిపోయింది కానీ ఈ సారి ములుగు జిల్లా కమిటీ చాలా లోతుగా ఆలోచించి ఎస్సీ . ఎస్టి . బిసి. మైనార్టీలు మనం అందరం కలిసి చేసుకునే పెద్ద కార్యక్రమం ఇది ఒక్కటే కానీ ఇది అందరికీ తెలియకుండా పోతుంది అంబేద్కర్ గురించి చెప్పుకునే హక్కు మనకు మాత్రమే ఉంది అని తెలియజేయడానికి ఈ సారి జయంతి ఎంతో ఘనంగా నిర్వహించాలని అనుకున్నారు కాబట్టి యూత్ అందరు ఆలోచించదగ్గ విషయం ఏమిటంటే మన ముత్తాతలు అలాగే దళితులు అప్పట్లో కుల వివక్షని ఎంతో ఎదుర్కొన్నారు మూతికి ముంత ముడ్డికి చీపురు కట్టి మనల్ని ఊరికి అవతల విసిరేసి మన బ్రతుకుని వాళ్ళ కాళ్ళ దగ్గర ఉంచుకొని ఊరేగిన అగ్రకుల మనువాదుల నుండి చీకటి కమ్మిన ఈ ప్రపంచానికి వెలుగునిచ్చే సూర్యుడు అంబేద్కర్ అనే రూపంలో వచ్చి మన బ్రతుకులు మార్చివేసాడు ఈ రోజు మనం ఇంత హుందాగా దర్జాగా ఎవరికి భయపడకుండా బ్రతుకుతున్నాం అంటే అది ఒక అంబేద్కర్ దయ వల్లనే అని చెప్పకనే చెప్పవచ్చు..అంబేద్కర్ గారు తన కడుపున పుట్టిన సంతానాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా మనమంతా తన వాళ్ళుగా తన బిడ్డలుగా అనుకుని మనకు తన జీవితాన్ని ధారబోసి మనకు ఇంతటి జీవితాన్ని ప్రసాదించాడు..తనకు వారసత్వం లేకుండా చేసుకున్నాడు.. ఈ కార్యక్రమం ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుంది మనవి దయచేసి అందరూ అంబేద్కర్ జయంతి తమ తమ విధిగా భావించి అందరూ రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి ఈ యొక్క జయంతిని విజయవంతం చేస్తారాని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ప్రచార కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు.

## వైష్ణవి స్కూల్ ప్రిన్సిపాల్ రాజుకు. విద్యార్థులు టీచర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు







**మంగపేట ఏప్రిల్ 09 :జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం లో పేద విద్యార్థులకు విద్య బోధన అందిస్తునటువంటి వైష్ణవి స్కూల్ యాజమాన్యన్ని ఈ రోజు స్కూల్ లో టీచర్స్ విద్యార్థులు కలసి రావుల రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతు కేక్ కట్ చేసి చాలువతో సన్మానించారు ఇట్టి కార్యక్రమం లో విద్యార్థులు మాట్లాడుతు మాకు వైష్ణవి స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపాల్ రాజు విద్యార్థులకు ఇంగ్లీష్ లో తెలుగులో మాకు అర్థం అయే విదంగా పొందిస్తూ టీచర్స్ కూడా చాలా మంచిగా చెప్పి పొదిస్తునటువంటి మా ప్రిన్సిపాల్ రాజు సార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో టీచర్స్ విద్యార్థులు పాలుగోన్నారు.

## మాడెలయ్యా గుడి నిర్మాణానికి విరాళం అందించిన సోల్తి కిరణ్ గౌడ్

**ఖిల వరంగల్ : (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా, ఖిలావరంగల్ మండలం,17.వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామంలో శ్రీ కోదండరామ రజక సంఘం వారి ఆధ్వర్యంలో వారి కుల దేవుడు మాడెలయ్యా గుడి నిర్మాణంలో భాగంగా గ్రామ రజక సంఘం అధ్యక్షులు కందుల సారంగం ఆధ్వర్యంలో కుల సంఘం పెద్దలు బొల్లికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోల్తి.కిరణ్ గౌడ్ ని వారి ఇంటికి వెళ్లి సంప్రదించగా వెంటనే స్పందించిన సోల్తి కిరణ్ గౌడ్ గ్రామ రజక సంఘం పెద్దల సమక్షంలో 25116/ ఇరువది ఐదు వేల నూట పదహారు రూపాయలను గుడి నిర్మాణానికి విరాళంగా అందజేయడం జరిగింది సోల్తి.కిరణ్ గౌడ్ గారు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సంసృతి సంప్రదాయాలకు సంబంధించిన మరియు గ్రామ అభివృద్ధికి సంబంధించిన విషయాలలో తన వంతు కృషి సహకారం ఎప్పటికి ఉంటుందని కిరణ్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కందుల సారంగం, గట్టుకొప్పుల ప్రసాద్,పాశం.వెంకన్న, కందుల.పెద్ద రాజు, గట్టికొప్పుల సాలయ్య,గంగారాజు,ఎల్లయ్య,రాజేష్, కందుల.రాహుల్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### యం ఎస్ పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ

**ములుగు జిల్లా ఏప్రిల్ 09: జైభీమ్ న్యూస్**

(రామప్ప) వెంకటాపూర్ న్యూస్

ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులకు గత మూడు నెలలుగా పని చేసిన కూలి వేతనాలు రావడం లేదని ముందు టెండర్లో బుక్కెడు బుక్కెడు నీళ్లు తాగుకుంటూ పనిచేసినం మాకు పైసలు రాకపోతే మేము ఎలా బ్రతకాలని కూలీలు వాపోయారని ఎంఎస్పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు వెంకటాపూర్ మండల కేంద్రంలోని మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ నర్సరీ వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా యం ఎస్ పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు గత మూడు నెలలుగా పని చేస్తున్న కూలి డబ్బులను ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వెంటనే కూలీల వేతనాలను విడుదల చేయాలని ఎండలు మండుతున్నందున పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగునా ఉల్లంఘిస్తుందని నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ను రద్దుచేసి కూలీలు హక్కులను కాపాడుకోవాలని అన్నారు ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు కూలీలకు నా మిత్రుడు చంటి కుమార్ అన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కార్యకర్తల సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు ప్రతి గ్రామ గ్రామాన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించాలన్నారు ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటూనే కొత్తగా వచ్చిన విబి గ్రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కూలీలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జూకంటి పుష్ప పోలోజు శ్రీవాణి ల్యాగల సమ్మక్క గుర్రం రాణి వనం మమత పల్లెబోయిన ప్రమీల గండి సుజాత ల్యాగల సాంబయ్య గాలి యశ్వంత్ కొండం మనోజ్ గాలి రాజకుమార్ కాడపాక తనుష్ గడ్డమీది స్వస్తిక్ నల్లగొండ మల్లేష్ దేవేందర్ రమేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## దాత గడ్డం సరిత సహకారంతో బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**హసన్‌పర్తి, 09 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో ఆటో స్టాండ్ వద్ద బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గడ్డం సరిత తన భర్త కీర్తిశేషులు గడ్డం శీను జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎండాకాలంలో ప్రయాణికులు, బాటసారులకు తాగునీరు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని తెలిపారు. బాలవికాస సాంఘిక సేవా సంస్థ దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకుని ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాత గడ్డం సరితను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ సభ్యురాలు బత్తిని అనూష, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పల్లె చంద్రకుమార్ గౌడ్, తాళ్లపల్లి సదానందం గౌడ్, కుమ్మరి రాజు, తాళ్లపల్లి హరీష్ గౌడ్, తాళ్లపల్లి శీను గౌడ్, ఆర్. సారయ్య, బాలవికాస కోఆర్డినేటర్లు బరిగేల రమ, అలువాల శోభ, పుల్ల పద్మ, బాలవికాస మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణి






**హన్మకొండ, 09 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు లోడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెగా ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధులతో జీవిస్తున్న చిన్నారులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఫాతిమా నగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి చేతుల మీదుగా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి సమాజానికి పునాది అని, వారికి నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. చిన్నారులకు అండగా నిలుస్తూ, వారికి మనోధైర్యం కల్పిస్తూ పోషకాహార కిట్లు అందిస్తున్న లోడి సంస్థ సేవలను ఆయన అభినందించారు. ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, చిన్నారుల్లో సాధారణంగా కనిపించే రక్తహీనత, ఎత్తుకు తగ్గ బరువు వంటి సమస్యలను అధిగమించడానికి ఇటువంటి పోషకాహార కిట్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. లోడి స్వచ్ఛంద సంస్థ గత 20 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, సుమారు 250 మంది చిన్నారులకు ప్రతి రెండు నెలలకు ఒకసారి పోషకాహార కిట్లు అందించడం అభినందనీయమని అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్‌మోహన్ రావు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, డెమో అశోక్ రెడ్డి, ఐసీటీసీ సూపర్వైజర్ రామకృష్ణ, డేటా మేనేజర్ కమలాకర్ తదితరులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నా

### కేటీఆర్‌తో భేటీ అనంతరం జీవన్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తాను బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని జగిత్యాల మాజీ ఎమ్మెల్యే, ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డి ప్రకటించారు. శేషజీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తు కోసం కూడా పాటుపడవచ్చని పేర్కొన్నారు. అంతకుముందు, జగిత్యాలలో జీవన్ రెడ్డిని బీర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. హైదరాబాద్ నుంచి జగిత్యాలకు చేరుకున్న కేటీఆర్... జీవన్ రెడ్డితో ఆయన నివాసంలో గంటకు పైగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ వెంట ఎల్. రమణ, పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల



పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?


ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం



తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిఫుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ



చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది

మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది.



మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

# పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు

మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి



ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

# పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్లు తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ఫ్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



# జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.



# ఈడెన్‌లో కేకేఆర్‌తో మ్యాచ్.. టాస్ గెలిచిన పంత్ సేన



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో అజింక్య రహానే నేతృత్వంలోని కోల్‌కతా జట్టు మొదట బ్యాటింగ్ చేయనుంది.టాస్ గెలిచిన అనంతరం లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ మాట్లాడుతూ.. "మేము బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టాలని భావిస్తున్నాం. మా బౌలర్లపై మాకు పూర్తి నమ్మకం ఉంది. గత మ్యాచ్‌లో విజయం జట్టులో ఉత్సాహాన్ని నింపింది. ఈ మ్యాచ్‌లో ఎలాంటి మార్పులు లేకుండా అదే జట్టుతో బరిలోకి దిగుతున్నాం" అని తెలిపాడు.కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ.. "మేము కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నాం. జట్టులో ఒకే ఒక మార్పు చేశాం. బ్లెస్సింగ్ ముజరబానీ స్థానంలో సునీల్ నరైన్ జట్టులోకి వచ్చాడు. కామెరూన్ గ్రీన్ బౌలింగ్ కూడా చేస్తే, మా బౌలింగ్ విభాగం మరింత పటిష్ఠమవుతుంది" అని పేర్కొన్నాడు.

**కోల్‌కతా నైట్ రైడర్స్**

అజింక్య రహానే (కెప్టెన్), ఫిన్ అలెన్, కామెరూన్ గ్రీన్, అంగ్‌క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), రింకు సింగ్, రోవ్‌మన్ పావెల్, రమన్‌దీప్ సింగ్, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్, నవదీప్ సైనీ, కార్తీక్ త్యాగి.

లక్నో సూపర్ జెయింట్స్ మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్‌రమ్, రిషబ్ పంత్ (కెప్టెన్/వికెట్ కీపర్), నికోలస్ పూరన్, అబ్దుల్ సమద్, ముకుల్ చౌదరి, మణిమారన్ సిద్ధార్థ్, అవేశ్ ఖాన్, మహమ్మద్ షమీ, దిగ్వేశ్ సింగ్ రాఠీ, ప్రిన్స్ యాదవ్.

# టాస్ గెలిచిన లక్నో.. గ్రీన్ మెరుపులు చూస్తామా..!

పంతొమ్మిదో సీజన్‌లో బోణీ కోసం నిరీక్షిస్తున్న కోల్‌కతా నైట్ రైడర్స్ సొంత మైదానంలో మరో మ్యాచ్‌కు సిద్ధమైంది. వర్ష సూచన భయాల నడుమ లక్నో సూపర్ జెయింట్స్‌తో కోల్‌కతా తలపడుతోంది. టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ బౌలింగ్ తీసుకున్నాడు. గత మూడు మ్యాచుల్లో టాపార్డర్ వైఫల్యంతో కుదేలైన కేకేఆర్ ఈసారి భారీ స్కోర్‌తో ప్రత్యర్థిని ఒత్తిడిలో పడేయాలని భావిస్తోంది. తీవ్రంగా నిరాశపరుస్తున్న కామెరూన్ గ్రీన్ ఈ మ్యాచ్‌లో సత్తా చాటాలనే కసితో ఉన్నాడు.

మినీ వేలంలో రికార్డు ధర పలికిన కామెరూన్ గ్రీన్ వైఫల్యం కోల్‌కతా నైట్ రైడర్స్‌ను వేధిస్తోంది. మూడు మ్యాచుల్లో తేలిపోయిన గ్రీన్.. లక్నోపై చెలరేగాలని యాజమాన్యం భావిస్తోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి లక్నోతో ఆడుతాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.ఆరంభ మ్యాచ్‌లో 220 కొట్టినా ముంబై ఇండియన్స్ చేతిలో 6 వికెట్ల తేడాతో ఓడింది కోల్‌కతా. సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్ల విజృంభణతో 161 పరుగులకే ఆలౌటైన కేకేర్ రెండో ఓటమి చవి చూసింది. మూడో మ్యాచ్ వర్షార్పణం కావడంతో పంజాబ్ కింగ్స్‌తో పాటు ఒక పాయింట్ పంచుకుంది అజింక్యా రహానే కోల్‌కతా తుది జట్టు : అజింక్యా రహానే(కెప్టెన్), ఫిన్ అలెన్, కామెరూన్ గ్రీన్, రఘువంశీ(వికెట్ కీపర్), రింకూ సింగ్, రొవ్‌మన్ పావెల్, రమన్‌దీప్ సింగ్, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్, నవ్‌దీప్ సైనీ, కార్తిక్ త్యాగి.ఇంప్యాక్ట్ సబ్స్ మనీశ్ పాండే, వైభవ్ అరోరా, తేజస్వీ దహియా, రాహుల్ త్రిపాఠి, టిమ్ సీఫర్ట్.

లక్నో తుది జట్టు : మిచెల్ మార్ష్, ఎడెన్ మర్క్‌రమ్, రిషభ్ పంత్(కెప్టెన్, వికెట్ కీపర్), పూరన్, సమద్, ముకుల్ చౌదరీ, మనిమరన్ సిద్దార్థ్, అవేశ్ ఖాన్, షమీ, రథీ, ప్రిన్స్ యాదవ్.ఇంప్యాక్ట్ సబ్స్ ఆయుశ్ బదొని, మాథ్యూ బ్రీట్జ్, షెహబాజ్ అహ్మద్, మయాంక్ యాదవ్, హిమ్మత్ సింగ్





# కోహ్లీతో పోలిక... జర్నలిస్టుపై బాబర్ అజామ్ ఆగ్రహం!



పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2026లో, స్టార్ ఆటగాడు బాబర్ అజామ్ మైదానం బయట తన అసహనాన్ని ప్రదర్శించాడు. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీతో తనను పోలుస్తూ ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు తీవ్రంగా స్పందించాడు.హైదరాబాద్ కింగ్స్‌మెన్‌పై పెషావర్ జల్మీ చివరి బంతికి ఉత్కంఠ విజయం సాధించిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ మ్యాచ్‌లో పెషావర్ 146 పరుగుల లక్ష్యాన్ని ఛేదించగా, బాబర్ అజామ్ 37 బంతుల్లో 43 పరుగులు చేశాడు. అయితే, జట్టు గెలిచినప్పుడు అతను క్రీజులో లేకపోవడంతో, మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఓ జర్నలిస్టు కోహ్లీలా మ్యాచ్‌లను ముగించడంలో విఫలమవుతున్నారా అని ప్రశ్నించాడు.ఈ ప్రశ్నకు బాబర్ కాస్త ఘాటుగానే బదులిచ్చాడు. "ఈ పోలికలను ఇకనైనా ఆపండి. ఈ విషయాలను మీలోనే ఉంచుకోండి. పోల్చడం మానేసి ముందుకు సాగండి. నేను మ్యాచ్‌లు ముగించలేనని మీరు తప్పుగా అనుకుంటున్నారు" అంటూ అసహనం వ్యక్తం చేశాడు. ఈ సంభాషణ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయింది. పాకిస్థాన్‌లో అత్యుత్తమ బ్యాటర్‌గా పేరుగాంచిన బాబర్ అజామ్, టీ20 ఫార్మాట్‌లో తన స్ట్రైక్ రేట్, మ్యాచ్ ఫినిషింగ్ సామర్థ్యంపై తరచూ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ పీఎస్ఎల్ సీజన్‌లో ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లలో 126.15 స్ట్రైక్ రేట్‌తో 82 పరుగులు చేశాడు. మరోవైపు, ఐపీఎల్‌లో ఆడుతున్న విరాట్ కోహ్లీ, ఈ సీజన్‌లో రెండు మ్యాచ్‌లలో 173.21 స్ట్రైక్ రేట్‌తో 97 పరుగులు సాధించాడు. ముఖ్యంగా ఓ ఛేజింగ్‌లో అజేయంగా 69 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

## బంగ్లా క్రికెట్‌లో కొత్త శకం: భారత్‌తో సత్సంబంధాల కోసం తమీమ్ ప్రయత్నాలు

బంగ్లాదేశ్‌లో రాజకీయ మార్పులతో పాటు ఆ దేశ క్రికెట్ బోర్డులోనూ పెను మార్పులు సంభవించాయి. కొత్త ప్రధానమంత్రిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టాక, క్రికెట్ కార్యకలాపాలను చక్కదిద్దే బాధ్యతను మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌కు అప్పగించారు.బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డులో నెలకొన్న అస్థిరతను తొలగించేందుకు 11 మంది సభ్యులతో కూడిన అడ్-హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా తమీమ్ ఇక్బాల్ బాధ్యతలు చేపట్టారు. రాబోయే 90 రోజుల్లోగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి బోర్డును గాడిలో పెట్టాలని కొత్త యాజమాన్యం నిర్ణయించింది. టీ20 వరల్డ్ కప్ 2026 సమయంలో భారత్‌లో పర్యటించేందుకు నిరాకరించడంతో దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడమే లక్ష్యంగా తమీమ్ అడుగులు వేస్తున్నారు. ఈ ఏడాది చివర్లో ద్వైపాక్షిక సిరీస్ కోసం టీమిండియాను బంగ్లాదేశ్‌కు ఆహ్వానిస్తూ బీసీసీఐకి అధికారిక ప్రతిపాదనలు పంపారు. భారత్‌లో పర్యటించేందుకు కూడా బంగ్లా ఆసక్తి చూపుతోంది.ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) సైకిల్‌లో భాగంగా భారత్ పర్యటనను విజయవంతం చేయడం ద్వారా రెండు దేశాల మధ్య క్రికెట్ బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని తమీమ్ భావిస్తున్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



## 'డెకాయిట్'తో కొంచెం రొమాన్స్ .. మరి కొంచెం యాక్షన్: మృణాల్!

వెండితెరపై బంగారు తీగలా కనిపించే హీరోయిన్స్ ను చూస్తూ ప్రేక్షకులు కదలడం మరిచిపోతుంటారు .. ఒక్కోసారి కథను కూడా మరిచిపోతుంటారు. హీరోయిన్స్ గ్లామరస్ గా కనిపించాలనే ఆడియన్స్ కోరుకుంటారు. ఇక పాత్రను బట్టి వాళ్ల నటన కనెక్ట్ కావడం .. కాకపోవడం జరుగుతూ ఉంటుంది. అయితే హీరోయిన్స్ మాత్రం గ్లామరస్ గా కనిపించడం కంటే, కాస్త బరువైన .. లోతైన పాత్రలను చేయడానికే ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలాంటి ఒక డిఫరెంట్ రోల్ తనకి 'డెకాయిట్'లో లభించినందుకు మృణాల్ ఠాకూర్ చాలా మురిసిపోతోంది. అడివి శేష్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, రేపు విడుదలవుతోంది. ఈ సినిమాలో తన పాత్ర చాలా లోతైనదిగా కనిపిస్తుందని ఆమె ఇంటర్వ్యూలలో చెబుతూ వచ్చారు. ఒక పాపకు తల్లిగా తాను కనిపిస్తాననీ, బరువైన ఆ పాత్ర సహజత్వానికి చాలా దగ్గరగా ఉండటం వలన, వెంటనే ఆ పాత్రలో లీనమైపోయేదానినని అన్నారు. ఇక ఈ సినిమాలో రొమాన్స్ తో పాటు యాక్షన్ దృశ్యాలలోను తాను నటించానని చెప్పారు. ఈ రెండింటిలో రొమాన్స్ సీన్స్ లో చేయడమే తనకి కష్టంగా తోచిందని అన్నారు. మృణాల్ ఠాకూర్ లో మంచి నటి ఉందనే విషయాన్ని 'సీతారామం' నిరూపించింది. ఆ సినిమా ఆమెకి సక్సెస్ తో పాటు, మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ తరువాత ఆమె చేసిన సినిమాలేవీ మళ్లీ ఆ స్థాయిలో మాట్లాడుకునేలా చేయలేకపోయాయి. 'ది ఫ్యామిలీ స్టార్' ఆమె అభిమానులను బాగా నిరాశపరిచింది. ఆ తరువాత ఆమె నుంచి వస్తున్న ఈ సినిమా, భారీ హిట్ అందుకోవడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.

## పెళ్లి పీటలెక్కబోతున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ముహూర్తం ఖరారు!

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె కావ్య రెడ్డితో ఆయన వివాహం నిశ్చయమవడమే కాకుండా, పెళ్లి ముహూర్తం కూడా ఖరారైంది.ఇటీవల ఇరు కుటుంబాల సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో శ్రీనివాస్ - కావ్య రెడ్డిల 'లగ్నపత్రిక' వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను సాయి శ్రీనివాస్ సోషల్ మీడియాలో పంచుకోవడంతో, అవి చూసిన అభిమానులు ఈ జంట "చూడముచ్చటగా ఉంది" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ లగ్నపత్రిక వేడుకలోనే వివాహ ముహూర్తాన్ని ఏప్రిల్ 29గా ఖరారు చేశారు. టాలీవుడ్‌లోని ప్రముఖులు, రాజకీయ నేతలు, ఇతర రంగాల సెలబ్రిటీల సమక్షంలో ఈ పెళ్లి వేడుకను ఘనంగా నిర్వహించేందుకు బెల్లంకొండ సురేశ్ కుటుంబం భారీ ఏర్పాట్లు చేస్తోంది.ఒకవైపు వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్న శ్రీనివాస్... మరోవైపు సినిమాల పరంగానూ బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న అడ్వెంచర్ థ్రిల్లర్ 'హైందవ'పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు ఉన్నాయి. లుధీర్ బైరెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.





# ఆయన వల్లే నేను ఇంత ధైర్యంగా ఉన్నాను: సమంత

నటి సమంత తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితం గురించి పంచుకున్న భావోద్వేగపూరిత వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎన్నో సవాళ్లను దాటుకుని కెరీర్‌లో దూసుకుపోతున్న సమంత, తన భర్త రాజ్ నిడమోరు తన జీవితంలో ఎంతటి కీలక పాత్ర పోషించారో వివరిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.తన జీవితంలోని ఒడిదుడుకుల సమయంలో రాజ్ తనకు అండగా నిలిచారని సమంత పేర్కొన్నారు. "నేను ఈ రోజు ఇంత ధైర్యంగా ఉండటానికి, ఒక మంచి నటిగా ఎదగడానికి ప్రధాన కారణం ఆయనే" అని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. తనలోని నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో రాజ్ నిరంతరం ప్రోత్సహిస్తారని వెల్లడించారు.తామిద్దరం వృత్తిపరమైన పనులే కాకుండా, వర్కవుట్స్ వంటి వ్యక్తిగత పనులను కూడా కలిసే చేస్తామని సమంత చెప్పారు. ఒక్క రోజు కూడా ఆయనకు దూరంగా ఉండలేనంతగా తమ మధ్య అనుబంధం ఉందని తన ప్రేమానురాగాలను చాటుకున్నారు.ప్రస్తుతం సమంత.. రాజ్ నిర్మాణంలో వస్తున్న 'మా ఇంటి బంగారం' అనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూనే, తన విజయానికి మూలస్తంభంగా నిలిచిన భర్త గురించి సమంత గొప్పగా చెప్పడం ఆమె అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వీరి జోడీ వృత్తిపరంగా, వ్యక్తిగతంగా మరిన్ని విజయాలు అందుకోవాలని నెటిజన్లు ఆకాంక్షిస్తున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM